2. నీ వొసఁగు శిశువుల మాకు – దేవ నీవ చేర్చికొనుము – నీవ కాపాడు జీవ మార్గము నందు నిలుపు – నిత్య – జీవంబు దయచేసి – శ్రీ యేసు కఠినన్ ॥దేవా॥

3. విమలాత్మ బాప్తిస్మ మొసఁగి – వీరి – విమలులఁ జేయుము – ప్రీతిని దేవా – క్షమ భక్తిప్రేమ శాంతుల – నొసంగు – శ్రమముల వెలుఁగంగ – సత్య సాక్షులుగా ॥దేవా॥

4. వీరలకుఁ దోడై యుండుము – తండ్రి – వీరలఁ జూడుము – వివిధ మార్గ ముల – వీరు లోకము విడుచు నపుడు – దయను – వీరలఁ జేర్చుము – విమ లానందమున ॥దేవా॥

– పులిపాక జగన్నాదము

## 273 పిన్న పెద్దల బాప్తిస్మము

రా – నీలాంబరి (చాయ : వారు భాగ్యవంతులు) తా – త్రిపుట

యే సొసంగె గొప్ప యాజ్ఞను – తన శిష్యులకును – యేసొసంగె గొప్ప యాజ్ఞను = దాసులునుగఁ జేయ బోయి – ధరణిమీఁది రాష్ట్రములకు – ఆ సను బాప్తిస్మ మిచ్చి – నా సుబోధ నేర్పుఁడనుచు ॥యేసొసంగె॥

1. జనక కుమారాత్మల పేర – బాప్తిస్మ మియ్యఁ – చనుదు మీరు సకల దిశలను = తనయు లైనఁ తల్లులైనఁ – తండ్రులైనఁ బొందవచ్చుఁ – దగిన రీతి దాని నిపుడు – తండ్రియైన దైవ కృపను ॥యేసొసంగె॥

2. బాలు రెల్ల బొందవచ్చును – బాప్తిస్మ మిపుడు – జాలిఁ జూపు క్రీస్తు సెలవున = బాలు రందుఁ బ్రేమ నుంచి – ప్రభువు పిలుచు వారి నెల్లఁ జాల మేలు సేయ గోరి – సకల కాలముల యందు ॥యేసొసంగె॥

3. పొందవలయు బాప్తిస్మము – శుద్ధాత్మ చేత – విందుఁ గలుగు మనుజు లందరు = మంద బుద్ధి విడిచి పెట్టి – మహిమ గల్గు దేవు గొల్వ – నందము గను లేచి రండి – హర్ష పూర్ణు లగుచు మీరు ॥యేసొసంగె॥

– పులిపాక జగన్నాథము



## 274 పెద్దల బాప్తిస్మము

రా – నవరోజు (చాయ : అందమైన క్రీస్తు కథ) తా – అట

ఆచరించుచునున్నాము – ఆ చందము మేము = యే చందమేసు ప్రభు సెల – విచ్చివేంచేసితో పరమండలికి ॥ఆచరించు॥

1. నీ సుభక్తుల్ నిస్తులాపొస్తలుల్ – నీ సెలవున న్నిఖిల భూస్థలుల్ – వాసికెక్కగా గాఁజేయుటకు వ్యాపించిరి కోరి = యోసియ్యోను రాజశాశ్వత – శ్రీసనాథ శ్రితరక్షభాజ – నీ సుదయచే నీ యుద్యోగము – నిత్యంబును బొంది ॥యాచరించు॥

2. భాసురత్వత్సమా చార – వాక్యము విని సదావి – శ్వాసిభాగ్యాభి ముఖ స్వాభావుల నీవేళన్ = భాసమాన పతితపా – వనతాంకిత పాత్ర దరికు – ల్లాసము నెమ్మోములందు – రాజిల్లగం దెచ్చి ॥యాచరించు॥

3. పరిశుద్ధ నాధ్యాత్మ మోక్ష – పారావతమా – వీరి – నిత్తరి – నరుదౌ నీదైవత్వచి – హ్నాముతోడను గూడ = సరవిగా దతియను బొందె దెరగున నీబప్తి స్తోదకములయు – బరిని వ్యాపించియుండుటకు – ప్రార్థించుచు నిన్ను ॥యాచరించు॥

4. పరయానంద వదనము నీ – దరికరాఁగిగోరు వీరి న్నీ – పరమ కృపన్ దీవించి నీ – కరుణా కటాక్షేక్షన్ = స్థిరతఁ బాన్చియాత్మలకు – నీ మహిమ కిరణములు – నెరపు మో అభువాయని – నిన్ను వేడుచు ॥నాచరించు॥

–విలియం డాకన్

## 275 క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొంద రండి

రా – రేగుప్తి (చాయ : పాపులారా మీ పనిసరి) తా – ఆది

రండి రండి సువార్తబోధ విన – రారోజనులారా = నిండు మనంబుల కోర్కెలూరగను – నిజరక్షకుఁడగు యేసునిఁ జేర ॥రండి॥

1. పాపము లెడ బాపను యిలకరిగిన – ప్రభువు మహిమ వినుఁడి – మీ మీ – పాపములను దలపోసి హృదయముల – పశ్చాత్తాపపడి = యా పరమగురుని నామముద్వారా – ననుసరించి ముంచదముఁ బొందు ॥రండి॥